# దిగ్గజ సంస్థల సహకారం.. నైపుణ్య ఉన్నతీకరణే లక్ష్యం

**భారత్ నైపుణ్యాభివృద్ధిలో అద్భుత ప్రగతి సాధించింది. స్కిల్ ఇండియా మిషన్ రూపాంతరీకరణ శక్తిగా ఆవిర్భవించడమే ఇందుకు కారణం. ఇది భారత్ స్థానాన్ని ప్రపంచ నైపుణ్య కూడలిగా బలోపేతం చేసింది. జాతీయ విద్యావిధానం-2020 అమలు, నైపుణ్య భారత్ డిజిటల్ కూడలి పరిధిలో నిబద్ధతను పటిష్టం చేశాయి. నైపుణ్య వికాస కృషి, వృత్తి విద్య తదితర వివరాలు సంక్షిప్తంగా..**



### నైపుణ్య భారత్ కార్యక్రమం-రూపాంతరీకరణ దశాబ్దం

- కేంద్ర ప్రభుత్వం 2015లో ప్రారంభించిన నైపుణ్య భారత్ కార్యక్రమం నైపుణ్య అంతరాలను తగ్గించే కీలక ఉపకరణంగా మారింది.
- జాతీయ ప్రాథమ్యాలు, పారిశ్రామిక రంగ అవసరాలు, సరికొత్త ప్రపంచ ధోరణులకు దీటుగా నిపుణ కార్మికశక్తిని తీర్చిదిద్దింది.

### నైపుణ్య వికాస చట్రం

- విధానపరమైన కార్యక్రమాలు, సంస్థాగత సంస్కరణలు, సాంకేతికతల పురోగమనంతో కూడిన సమగ్ర చట్రం నైపుణ్య భారత్ కార్యక్రమానికి పునాది.
- భవిష్యత్ సంసిద్ధ, పరిణామశీల కార్మిక శక్తి సృష్టి లక్ష్యంగా ఇది రూపుదిద్దుకుంది.
- దీనికి అనుగుణంగా చర్యలు చేపట్టిన నైపుణ్యాభివృద్ధి వ్యవస్థాపన మంత్రిత్వ శాఖ యంత్రాంగం వివిధ మంత్రిత్వ శాఖల పరిధిలో చెల్లాచెదురుగాగల 20కి పైగా కార్యక్రమాలను ఏకీకృతం చేస్తూ నైపుణ్య వికాస కృషిని క్రమబద్ధీకరించింది.
- నిర్మాణాత్మక, పరిణామశీల, సుస్థిర నైపుణ్యావరణ వ్యవస్థకు ఈ కార్యక్రమం పునాది వేసింది.
- నిత్య పరిణామశీల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత కార్మికశక్తి పోటీతత్వం కొనసాగేందుకు భరోసా ఇచ్చింది.
- వృత్తి విద్యను ప్రధాన స్రవంతి విద్యారంగంతో అనుసంధానించడంలో జాతీయ విద్యా విధానం-2020తో పాటు 2023లో ప్రవేశపెట్టిన 'నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్'ను కీలక ముందడుగుగా చెప్పవచ్చు.
- సంప్రదాయ విద్యాభ్యాసంతో నైపుణ్యాలను నిరంతరం సమ్మిళితం చేసే సమగ్ర-సరళ విద్యా వ్యవస్థ లక్ష్యంగా ఎన్ఈపీ-2020' రూపొందింది.
- జాతీయ నైపుణ్యార్హత చట్రానికి అనుగుణంగా విద్యా క్రెడిట్ల బదిలీకి శ్రీకారం ద్వారా విద్య ఉపాధి మార్గాల మధ్య విద్యార్థులు సులువుగా మారవచ్చు.
- ఐటీఐ ఉత్తీర్ణులకు విద్యా సమానత్వ విధానం ప్రవేశపెట్టడం, అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ ఏర్పాటు వంటివి నైపుణ్యాధారిత అభ్యసనం, సాధారణ ఉన్నత విద్య మధ్య సంబంధాన్ని మరింత పటిష్టం చేశాయి.
- భవిష్యత్ సంసిద్ధ కార్మికశక్తి రూపకల్పనపై భారత్ నిబద్ధతను ఈ చర్యలు మరింత బలోపేతం చేశాయి.

### పారిశ్రామిక అనుబంధాలు శిక్షణార్థి కార్యక్రమాల విస్తరణ

- పారిశ్రామిక రంగంతో ఈ కార్యక్రమం లోతైన సంబంధాలు నెరపడాన్ని గత దశాబ్దపు కీలక ఘట్టంగా పేర్కొనవచ్చు.
- ఈ మేరకు ఉద్యోగ విపణి అవసరాలకు తగినట్లు శిక్షణ పాఠ్యాంశాల రూపకల్పనలో 100కు పైగా ప్రధాన పరిశ్రమలతో సంప్రదింపులు దోహదం చేశాయి.
- మరోవైపు పారిశ్రామిక శిక్షణ సంస్థల వ్యవస్థలో సరళ అవగాహన ఒప్పందాలు కుదిరాయి.
- దీనికి తోడు ద్వంద్వ శిక్షణ వ్యవస్థల ప్రవేశంతో వాస్తవ ప్రపంచ పని అనుభవ సముపార్జన సులువైంది. దీంతో వర్ధమాన పరిశ్రమల్లో అధిక డిమాండ్‌గల పాత్ర పోషణకు శిక్షణార్థులను సిద్ధం చేయడానికి మార్గం సుగమమైంది.
- జాతీయ శిక్షణార్థి ప్రోత్సాహక పథకం ప్రవేశపెట్టడంతో శిక్షణ కార్యక్రమాలకు పునరుత్తేజం లభించింది.
- ప్రత్యక్ష లబ్ధి బదిలీ అమలుతో ఆర్థిక సాయం మరింత హేతుబద్ధమై శిక్షణార్థి వేతనం సకాలంలో పారదర్శకంగా పంపిణీ కావడానికి భరోసా లభించింది.
- ఈ కార్యక్రమం ప్రారంభం నుంచి దాదాపు 50,000 సంస్థల్లో 42 లక్షల మందికిపైగా శిక్షణార్థులు శిక్షణ పొందుతున్నారు.
- దీనివల్ల ఉపాధిని పెంచే ఆచరణాత్మక అభ్యసన అవకాశాలు లభిస్తాయి.
- మరోవైపు అధిక డిమాండ్ గల రంగాల కోసం నైపుణ్య సముపార్జనను ముమ్మరం చేయడం లక్ష్యంగా 'సత్వర ఉపాధి కల్పన అభివృద్ధి కార్యక్రమం' అమల్లోకి వచ్చింది.
- దీనిద్వారా శిక్షణ ప్రమాణాల ఉన్నతీకరణ, నైపుణ్య కార్యక్రమాలతో డిజిటల్ సామర్థ్యాల అనుసంధానంపై సహకారానికి డసాల్ట్, సామ్‌సంగ్, మైక్రోసాఫ్ట్, ఐబీఎం వంటి దిగ్గజ సంస్థలు అంగీకరించాయి.
- భవిష్యత్ సంసిద్ధ కార్మికశక్తిని రూపుదిద్దడంపై భారత్ నిబద్ధతను ఇవి కూడా బలోపేతం చేశాయి.

### సాంకేతిక డిజిటల్ రూపాంతరీకరణ వినియోగం

- పారిశ్రామిక విప్లవం 4.0 నేపథ్యంలో నైపుణ్య భారత్ కార్యక్రమం సాంకేతిక పరిజ్ఞాన వినియోగాన్ని అందిపుచ్చుకుంది.
- మరో కొత్త మలుపుగా 'ఎస్ఐడీహెచ్' అమల్లోకి రావడంతో 'ఎప్పుడైనా.. ఎక్కడైనా అభ్యసన' మాడ్యూళ్లు, అగ్మెంటెడ్ రియాలిటీ/వర్చువల్ రియాలిటీ సహిత కోర్సులు, కృత్రిమ మేధ ఆధారిత ఉపాధి అవకాశాల గుర్తింపు వగైరాలు అందుబాటులోకి వచ్చాయి.
- మరోవైపు 'ఎస్ఐడీహెచ్' ద్వారా లభించే డిజిటల్ నైపుణ్య కార్డుతో శిక్షణార్థులకు సాధికార అర్హతలను కల్పిస్తుంది.
- ఈ విధంగా వారి అర్హతలకు గుర్తింపుతో పాటు వివిధ రంగాల మధ్య మార్పిడికి మరింత భరోసా లభిస్తుంది. ఈ చర్యలన్నీ నైపుణ్య సముపార్జనను మరింత అందుబాటులోకి తెచ్చాయి.
- ఏఐ, ఐఓటీ, విద్యుత్ వాహనాలు, గ్రీన్ హైడ్రోజన్ వంటి ఆధునిక రంగాల్లో ఉపాధి అర్హతల మెరుగు దిశగా అధునాతన సామర్థ్యాలను చేరువ చేశాయి.

### భవిష్యత్ పని స్వభావం అంతర్జాతీయ రాకపోకలు

- పని స్వభావంలో కాలానుగుణ మార్పుల దృష్ట్యా డిజిటల్ ప్రాధాన్యం, ప్రపంచ సమీకృత ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా తన కార్మికశక్తిని భారత్ చురుగ్గా సిద్ధం చేయాలి.
- ప్రపంచ ఆర్థిక వేదిక అంచనాల ప్రకారం యాంత్రీకరణ, ఏఐ చోదిత సాంకేతికతలతో 2030 నాటికి పరిశ్రమల స్వరూపం మారనుండగా, నైపుణ్య లేమితో 8.5 కోట్ల ఉద్యోగాలు భర్తీకాని పరిస్థితి ఏర్పడుతుంది.
- ఆది నుంచి అంతర్జాతీయ నైపుణ్య డిమాండ్‌కు తగినట్లు శిక్షణ పరిధిని విస్తరించడమే నైపుణ్య భారత్ విజయంలోని వైశిష్ట్యం. ఈ కారణంగానే నిపుణ భారతీయ కార్మికులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ పెరుగుతుంది.
- 16 దేశాల్లో కొన్నేళ్ల వ్యవధిలోనే 37 లక్షలకు పైగా ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని అంచనా.
- మరోవైపు జపాన్, జర్మనీ, ఇజ్రాయెల్, యూఏఈ వంటి దేశాలతో ద్వైపాక్షిక ఒప్పందాలు అధిక డిమాండ్ గల రంగాల్లో నిపుణ కార్మిక నియామకాలకు దోహదం చేశాయి.
- ప్రపంచానికి ప్రతిభ ప్రదాతగా భారత్ పాత్రను ఇనుమడింపజేసే లక్ష్యంతో 30 నైపుణ్య భారత్ అంతర్జాతీయ కేంద్రాలు ఏర్పాటయ్యాయి. వీటి ద్వారా నిర్మాణాత్మక శిక్షణ, ధ్రువీకరణ, భాషా ప్రావీణ్య కల్పన వంటి కార్యక్రమాలు కార్మికశక్తి రాకపోకలను సుగమం చేస్తాయి.
- ప్రపంచ నైపుణ్య పోటీలో భారత్ సామర్థ్యం గణనీయంగా మెరుగుపడింది. ఈ మేరకు 2011 నాటికి 39వ స్థానంలో ఉన్న దేశం క్రమేణా అద్భుత ప్రతిభతో 2024 నాటికి 13వ స్థానానికి దూసుకెళ్లింది.
- స్పర్థాత్మక నైపుణ్య ప్రమాణాలతో పాటు ప్రపంచ వేదికపై ఇనుమడిస్తున్న యువతరం ప్రతిభను ఈ తాజా గుర్తింపు చాటి చెబుతుంది.

### నైపుణ్యాభివృద్ధి వ్యూహం

- జాతీయ కృత్రిమ మేధ కార్యక్రమ సంధానంతో భారత్ రూపొందించిన ఏఐ వ్యూహం భవిష్యత్ కార్మిక శక్తిని సిద్ధం చేస్తుంది.
- వివిధ రంగాల్లో నైపుణ్య ఉన్నతీకరణ లక్ష్యంగా ఏఐ ఆధారిత అభ్యసన విధానాన్ని ఈ వ్యూహంలో పొందుపరిచింది. దీని ప్రకారం యాంత్రీకరణ, అంచనాత్మక విశ్లేషణ, మెషిన్ లెర్నింగ్ వంటి నైపుణ్యాలతో అభ్యర్థులను తీర్చిదిద్దడానికి ఏఐ చోదిత అభ్యసన పద్ధతులను 'ఎస్ఐడీహెచ్' అమలు చేస్తుంది.
- గూగుల్, ఎన్విడియా, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థల సహకారంతో విద్యార్థులు, నిపుణులతో పాటు 'ఎంఎస్ఎంఈ'లకు ఏఐ నైపుణ్య సౌలభ్యం విస్తరిస్తుంది. ఇక వర్ధమాన ధోరణులు, పరిశ్రమ డిమాండ్లు, విధాన సిఫారసులకు సంబంధించి ఎన్సీవీఈటీ రూపొందించిన ఏఐ నైపుణ్య నివేదిక కీలక అవగాహన కల్పిస్తుంది.
- ఇవన్నీ ఏఐ సంసిద్ధ కార్మికశక్తిని తీర్చిదిద్దడంపై భారత్ నిబద్ధతను బలోపేతం చేస్తున్నాయి.
- ఇక ఆరోగ్య సంరక్షణ, తయారీ, ఆర్థిక సేవల వంటి రంగాలకు ఉద్దేశించిన ఏఐ ఆధారిత నైపుణ్య విస్తరణ కార్యక్రమాలు ఇటీవల చేపట్టిన చర్యల్లో అంతర్భాగంగా ఉన్నాయి.
- యాంత్రీకీకరణతోపాటు వేగంగా మారే ఏఐ చోదిత ఉద్యోగ విపణిలో భారత కార్మికశక్తి పోటీపడటానికి ఇవి భరోసా ఇస్తాయి.

### బడ్జెట్ కేటాయింపులు పథకాల ఏకీకరణ

- నైపుణ్య భారత్ కార్యక్రమాల కొనసాగింపు, విస్తరణలో బడ్జెట్ మద్దతుదే కీలక పాత్ర. ఈ మేరకు 2024-25 కేంద్ర బడ్జెట్‌లో ప్రభుత్వం

**గ్రూప్-1 ప్రత్యేకం**
**జనరల్ ఎస్సే**

రూ.8,800 కోట్లు కేటాయించింది.
- భారీ స్థాయిలో నైపుణ్య శిక్షణ, పునశ్చరణ, ఉన్నతీకరణ కృషిపై ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనం. దీంతో పాటు కూడలి విభాగాల విధానం కింద దేశంలోని 1000 ఐటీఐల ఉన్నతీకరణకు నిర్ణయించింది.
- పారిశ్రామిక రంగ అవసరాలకు తగిన ప్రపంచ స్థాయి శిక్షణ మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ఐదు జాతీయ నైపుణ్య కేంద్రాల స్థాపనకు గణనీయంగా నిధులు కేటాయించింది.

### నైపుణ్యార్జనకు ఆర్థిక సాయం

- యువతకు నైపుణ్య సముపార్జనను మరింత చేరువ చేయడం కోసం వినూత్న ఆర్థిక సహాయ వ్యవస్థలు ఏర్పాటయ్యాయి.
- ఆర్థిక సహాయ సంస్థల సహకారంతో నైపుణ్యార్జన రుణాలతో పాటు వృత్తి విద్యాభ్యాసం కోసం కొత్త శిక్షణార్థులకు రుణ సదుపాయం లభిస్తుంది.
- అధిక ప్రభావశీల శిక్షణ కార్యక్రమాల్లో ప్రైవేటు పెట్టుబడుల ద్వారా ఫలితాల ఆధారిత నైపుణ్య శిక్షణకు 'నైపుణ్య ప్రభావ బాండ్లు' తోడ్పడుతున్నాయి.
- గుర్తింపు పొందిన శిక్షణ ప్రదాతల ఎంపికకు వీలు కల్పించే నైపుణ్య వోచర్ల విధానం సుగమ, డిమాండ్ ఆధారిత నైపుణ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ చర్యలన్నీ భారత నైపుణ్యావరణంలో ఆర్థిక పరమైన అవరోధాలను తొలగించి, సమగ్ర భాగస్వామ్యానికి సమష్టిగా తోడ్పడతాయి.
- నైపుణ్యాభివృద్ధి పథకాలన్నిటినీ ఏకీకృత డిజిటల్ చట్రం పరిధిలోకి తేవడం అన్నిటినీ మించిన కీలక సంస్కరణ. దీని కింద 2024 నాటికి కేంద్ర (38), రాష్ట్రాల (133) పరిధిలోని 171 పథకాలను ఎస్ఐడీహెచ్‌లో విలీనం చేయడంతో పర్యవేక్షణ క్రమబద్ధం కావడంతో పాటు సామర్థ్యం మెరుగుపడింది.
- వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాల పరిధిలోని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల సమన్వయంతో పథకాల పునరుక్తి తగ్గి వనరుల సద్వినియోగం సుగమమైంది.

### గ్రామీణ కార్మిక శక్తికి సాధికారత

- దేశంలో సాంకేతిక పరిజ్ఞానాధారిత నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం పెరిగినప్పటికీ, సంప్రదాయ జీవనోపాధి మార్గాలను కూడా నైపుణ్య భారత్ కార్యక్రమం పటిష్టం చేసింది.
- భారత సుసంపన్న చేతివృత్తుల వారసత్వ పరిరక్షణతో పాటు నైపుణ్యాభివృద్ధికి భరోసా ఇస్తూ డైరెక్టరేట్ సహకారంతో ఎనిమిది 'ఎన్ఎస్క్యూఎఫ్' అనుగుణ సంప్రదాయ కోర్సులను ప్రవేశపెట్టారు. వీటిలో బసోహ్లి పెయింటింగ్, తివాచీ నేత, చేతితో ఎంబ్రాయిడరీ, శాలువా నేత, కొయ్యబొమ్మల తయారీ, కాగితపు గుజ్జు బొమ్మల కళ, సంప్రదాయ పుల్కారీ, నర్సరీ ఉద్యాన పెంపకం వంటివి ఉన్నాయి.
- నైపుణ్య శిక్షణకు పరిమితం కాకుండా చేతివృత్తులకు ప్రోత్సాహం, సామాజిక పునరుత్థాన సామర్థ్యం పెంపు సహా దేశంలో చేతివృత్తుల వారికి అర్థవంతమైన జీవనోపాధి కల్పన కూడా ఈ కార్యక్రమ లక్ష్యం.

'యోజన' సౌజన్యంతో..

## విద్య, ఉద్యోగ సమాచారం

### కెమికల్ ల్యాబొరేటరీలో...

**సీఎస్ఐఆర్-నేషనల్ కెమికల్ ల్యాబొరేటరీలో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 18
- **పోస్టులు:** జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్
- **విభాగాలు:** జనరల్, స్టోర్స్ అండ్ పర్చేజ్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 5
- **వెబ్‌సైట్:** https://recruit.ncl.res.in

### ఎన్ఎంఎల్‌లో...

**సీఎస్ఐఆర్-నేషనల్ మెటలర్జికల్ ల్యాబొరేటరీ (ఎన్ఎంఎల్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 14
- **పోస్టులు:** సైంటిస్ట్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 8
- **వెబ్‌సైట్:** https://nml.res.in

### మెడికల్ ఆఫీసర్లు....

**ఢిల్లీలోని ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 400
- **పోస్టులు:** మెడికల్ ఆఫీసర్ (మేల్, ఫిమేల్)
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 12
- **వెబ్‌సైట్:** https://join.afms.gov.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- ఆర్.ఆర్.బి: సముద్రశాస్త్రం, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

---

# చట్టం, సమన్వయం గురించి వివరించే ఆర్టికల్ ఏది?

**ఆర్ఆర్‌బీ - గ్రూప్స్ ప్రత్యేకం**
**పాలిటీ**

ఏప్రిల్ 17 తరువాయి

**61. ఇందిరాగాంధీ ప్రభుత్వం రాజ్యాంగంలో ఆర్టికల్ 13(4)ను ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?**
1) 24వ రాజ్యాంగ సవరణ చట్టం 1971
2) 25వ రాజ్యాంగ సవరణ చట్టం 1971
3) 26వ రాజ్యాంగ సవరణ చట్టం 1971
4) 42వ రాజ్యాంగ సవరణ చట్టం 1976

**62. సుప్రీంకోర్టు తొలిసారి న్యాయసమీక్ష అధికారాన్ని ఏ కేసు సందర్భంగా వినియోగించింది?**
1) చంపకం దొరై రాజన్ vs స్టేట్ ఆఫ్ తమిళనాడు
2) బాబూలాల్ పరాటే vs స్టేట్ ఆఫ్ బాంబే
3) శంకరీప్రసాద్ vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
4) మినర్వామిల్స్ vs యూనియాన్ ఆఫ్ ఇండియా కేసు

**63. గోలక్‌నాథ్ vs స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసులో ఏ రాజ్యంగ సవరణ చట్టాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేశారు?**
1) 17వ రాజ్యాంగ సవరణ చట్టం
2) 21వ రాజ్యాంగ సవరణ చట్టం
3) 24వ రాజ్యాంగ సవరణ చట్టం
4) 25వ రాజ్యాంగ సవరణ చట్టం

**64. ప్రభుత్వం రూపొందించిన శాసనాల్లో ఏదైనా భాగం కాని, నియమం కాని ప్రాథమిక హక్కులకు వ్యతిరేకంగా ఉన్నప్పుడు వ్యతిరేకంగా ఉన్న భాగం/నియమాన్ని మాత్రమే వేరుచేసి, అది చెల్లుబాటు కాదని న్యాయస్థానం తీర్పు ఇవ్వడాన్ని ఏమంటారు?**
1) Doctrine of Introvert
2) Doctrine of Individuality
3) Doctrine of Separability
4) Doctrine of Decode

**65. మిథు స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసులో ఐపీసీలోని ఏ సెక్షన్ ప్రాథమిక హక్కుల్లోని సమానత్వపు హక్కుకు వ్యతిరేకమని సుప్రీంకోర్టు తీర్పునివ్వడంతో తొలగించారు?**
1) సెక్షన్ 302 2) సెక్షన్ 303
3) సెక్షన్ 304 4) సెక్షన్ 305

**66. ప్రాథమిక హక్కులకు సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.**
ఎ. ప్రారంభ భారత రాజ్యాంగంలో 7 రకాల ప్రాథమిక హక్కులను పేర్కొన్నారు
బి. ప్రస్తుతం రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు 6 రకాలుగా ఉన్నాయి
సి. ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి ఇందిరాగాంధీ ప్రభుత్వం తొలగించింది
డి. ప్రాథమిక హక్కుల రక్షణకు న్యాయస్థానాలు జారీచేసే ఆదేశాలను రిట్స్ అంటారు
1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి
3) ఎ, బి, డి 4) ఎ, సి, డి

**67. రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కులు, వాటి వివరణకు సంబంధించి ఆర్టికల్స్ సరైన జవాబును గుర్తించండి.**

| | |
|---|---|
| ఎ. స్వేచ్ఛ, స్వాతంత్ర్యపు హక్కు | 1. ఆర్టికల్స్ 23 నుంచి 24 |
| బి. పీడనాన్ని నిరోధించే హక్కు | 2. ఆర్టికల్ 32 |
| సి. రాజ్యాంగ పరిహారపు హక్కు | 3. ఆర్టికల్స్ 19 నుంచి 22 |
| డి. సమానత్వపు హక్కు | 4. ఆర్టికల్స్ 14 నుంచి 18 |

1) ఎ-3, బి-1, సి-2, డి-4 2) ఎ-1, బి-3, సి-2, డి-4
3) ఎ-3, బి-1, సి-4, డి-2 4) ఎ-2, బి-1, సి-3, డి-4

**68. రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కులు, వాటి వివరణకు సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.**

| | |
|---|---|
| ఎ. ఆస్తిహక్కు | 1. ఆర్టికల్స్ 29 నుంచి 30 |
| బి. విద్యాసాంస్కృతిక హక్కు | 2. ఆర్టికల్స్ 25 నుంచి 28 |
| సి. మత స్వాతంత్ర్యపు హక్కు | 3. ఆర్టికల్ 31 |

1) ఎ-2, బి-1, సి-3 2) ఎ-3, బి-2, సి-1
3) ఎ-3, బి-1, సి-2 4) ఎ-1, బి-3, సి-2

**69. రాజ్యాంగ పరిహారపు హక్కును ప్రాథమిక హక్కులకు హృదయం వంటిది అని ఎవరు వ్యాఖ్యానించారు?**
1) పాల్ యాపిల్ బీ
2) బీఆర్ అంబేద్కర్
3) అనంతశయనం అయ్యంగార్
4) బాబూ రాజేంద్రప్రసాద్

**70. సమానత్వపు హక్కుకు సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.**
ఎ. ఆర్టికల్ 14 (ఎ) - చట్టం దృష్టిలో సమానత్వం గురించి వివరించారు
బి. ఆర్టికల్ 14 (బి) - చట్టం మూలంగా సమాన రక్షణ గురించి వివరిస్తుంది
సి. ఆర్టికల్ 14 (సి) - చట్టం, సమన్వయం గురించి వివరిస్తుంది
డి. ఆర్టికల్ 361 - రాష్ట్రపతి, రాష్ట్రాల గవర్నర్లకు ఉన్న ప్రత్యేక రక్షణ, మినహాయింపు గురించి వివరించారు
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి, డి 4) ఎ, బి, డి

**71. సమానత్వపు హక్కుకు సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.**
ఎ. చట్టం మూలంగా సమాన రక్షణ అనే భావనను అమెరికా నుంచి గ్రహించారు
బి. చట్టం దృష్టిలో సమానత్వం అనే భావనను బ్రిటన్ నుంచి గ్రహించారు
సి. భారత్‌లో వ్యవసాయరంగాన్ని ప్రత్యేకంగా గుర్తించి ఆస్తిపన్ను నుంచి మినహాయించారు
డి. అమెరికాలో అమల్లో ఉన్న ది రూల్ ఆఫ్ లా ఆధారంగా భారత రాజ్యాంగంలో సమానత్వపు హక్కును పొందుపరిచారు
1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి
3) ఎ, బి, డి 4) ఎ, సి, డి

**72. సమాన పరిస్థితుల్లో మాత్రమే సమానత్వాన్ని వర్తింపచేయవచ్చని, సమానుల్లో మాత్రమే సమానత్వం అమలుపరచడం జరుగుతుందని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా తీర్పునిచ్చింది?**
1) శంకరీప్రసాద్ vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
2) చిరంజిత్‌లాల్ vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
3) దేవీలాల్ vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
4) అశోక్‌కుమార్ ఠాకూర్ vs స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ కేసు

**73. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15కు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.**
ఎ. ఆర్టికల్ 15 (1) - కేవలం కుల, మత, జాతి, లింగ - జన్మ సంబంధమైన అంశాల ప్రాతిపదికపై ఏ వ్యక్తిని ప్రభుత్వ వివక్షకు గురిచేయరాదు
బి. ఆర్టికల్ 15 (2) - కేవలం కుల,




మత, జాతి, లింగ, జన్మ సంబంధమైన కారణాలతో వ్యక్తులను బహిరంగ, పబ్లిక్ ప్రదేశాల్లో ప్రవేశాన్ని నిరాకరించరాదు
సి. ఆర్టికల్ 15(3) - మహిళలు, బాలబాలికలకు కల్పించే ప్రత్యేక రక్షణలను వివక్షగా పరిగణించరాదు
డి. ఆర్టికల్ 15 (4) - సాయుధ దళాల సిబ్బందికి ప్రత్యేక రక్షణల కొనసాగింపు
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి
3) ఎ, సి, డి 4) బి, సి, డి

**74. రాజ్యాంగానికి ఆర్టికల్ 15 (4)ను చేర్చడానికి కారణమైన సుప్రీంకోర్టు కేసును గుర్తించండి.**
1) మినర్వామిల్స్ vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
2) ఆనందీబాయ్ పటేల్ vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
3) శంకరీప్రసాద్ vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
4) చంపకందొరైరాజన్ vs స్టేట్ ఆఫ్ మద్రాస్ కేసు

**75. రాజ్యాంగంలో ఆర్టికల్ 15 (4) ను ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?**
1) 1వ రాజ్యాంగ సవరణ చట్టం 1951
2) 2వ రాజ్యాంగ సవరణ చట్టం 1951
3) 7వ రాజ్యాంగ సవరణ చట్టం 1956
4) 14వ రాజ్యాంగ సవరణ చట్టం 1961

**76. వెనుకబడిన తరగతుల వర్గాల వారికి విద్యాసంస్థల్లో కల్పించిన రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా ప్రకటించింది?**
1) అశోక్ కుమార్ ఠాకూర్ vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
2) ఇందిరా సహనీ vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
3) బహుజన వికాస పరిషత్ vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
4) రాకేష్ మిశ్రా vs స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ కేసు

**77. ఓబీసీ వర్గాలకు విద్యాసంస్థల్లో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన ఆర్టికల్ 15(5)ను ఏ రాజ్యంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగంలోకి చేర్చారు?**
1) 86వ రాజ్యాంగ సవరణ చట్టం 2002
2) 87వ రాజ్యాంగ సవరణ చట్టం 2002
3) 91వ రాజ్యాంగ సవరణ చట్టం 2003
4) 93వ రాజ్యాంగ సవరణ చట్టం 2005

**78. ముల్కీ నిబంధనలకు రాజ్యాంగ భద్రతను కల్పించిన రాజ్యాంగ సవరణ చట్టాన్ని గుర్తించండి.**
1) 32వ రాజ్యాంగ సవరణ చట్టం 1973
2) 36వ రాజ్యాంగ సవరణ చట్టం 1975
3) 42వ రాజ్యాంగ సవరణ చట్టం 1976
4) 44వ రాజ్యాంగ సవరణ చట్టం 1978

**79. బీపీ మండల్ కమిషన్ సిఫారసుల మేరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఓబీసీ వర్గాల వారికి 27 శాతం రిజర్వేషన్లు కల్పించింది ఎవరు?**
1) పీవీ నరసింహారావు నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం
2) వీపీ సింగ్ నేతృత్వంలోని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం
3) అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని నేషనల్ డెమొక్రటిక్ అలయెన్స్ ప్రభుత్వం
4) మొరార్జీదేశాయి నేతృత్వంలో జనతా ప్రభుత్వం

**80. కింది అంశాల్లో సరైనది గుర్తించండి.**
ఎ. ఆర్టికల్ 16(4ఎ) - ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్స్‌లో రిజర్వేషన్లు
బి. ఆర్టికల్ 16 (4బి) - ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ సమయంలో మిగులు పోస్టులను బ్యాక్‌లాగ్ పోస్టులుగా పరిగణించి తదుపరి నోటిఫికేషన్‌కు బదిలీ చేయవచ్చు
సి. ఆర్టికల్ 16 (5) - మతస్వభావ సంబంధిత ఉద్యోగాల భర్తీలో సంబంధిత మతస్తులనే నియమించాలి
డి. ఆర్టికల్ 16(6) - వికలాంగులకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో ప్రత్యేక రిజర్వేషన్లు
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి, డి 4) బి, సి, డి

**81. రాజ్యాంగంలోని ఆర్టికల్ 16(6)ను ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?**
1) 99వ రాజ్యాంగ సవరణ చట్టం
2) 100వ రాజ్యాంగ సవరణ చట్టం
3) 103వ రాజ్యాంగ సవరణ చట్టం
4) 102వ రాజ్యాంగ సవరణ చట్టం

**82. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వర్గాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లకు ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగ భద్రతను కల్పించారు?**
1) 85వ రాజ్యాంగ సవరణ చట్టం
2) 87వ రాజ్యాంగ సవరణ చట్టం
3) 88వ రాజ్యాంగ సవరణ చట్టం
4) 89వ రాజ్యాంగ సవరణ చట్టం

**83, ఈడబ్ల్యూఎస్ వర్గాల వారికి ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో 10 శాతం రిజర్వేషన్లు నిర్దేశిస్తున్న ఆర్టికల్ 16(6)ను ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?**
1) 102వ రాజ్యాంగ సవరణ చట్టం
2) 103వ రాజ్యాంగ సవరణ చట్టం
3) 104వ రాజ్యాంగ సవరణ చట్టం
4) 105వ రాజ్యాంగ సవరణ చట్టం

**84. అస్పృశ్యత లేదా అంటరానితనానికి సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.**
ఎ. అంటరానితనాన్ని ఒక పాపంగా గాంధీ పేర్కొన్నారు
బి. ఆర్టికల్ 17 ప్రకారం అంటరానితనం నిషేధం
సి. 1955లో అస్పృశ్యత నేర నిషేధ చట్టం రూపొందింది
డి. అస్పృశ్యత నేర నిషేధ చట్టం 1955, నవంబర్ 19 నుంచి అమల్లోకి వచ్చింది
1) ఎ, బి, సి, డి
2) ఎ, బి, సి
3) ఎ, సి, డి 4) బి, సి, డి

**85. అస్పృశ్యత అనే పదాన్ని ఉపయోగించరాదని కర్ణాటక హైకోర్టు తీర్పునివ్వడంతో అస్పృశ్యత నేర నిషేధ చట్టాన్ని 1976లో ఏ విధంగా మార్చారు?**
1) నేర నిషేధ పరిరక్షణ చట్టం
2) పౌరహక్కుల పరిరక్షణ చట్టం
3) హరిజన, గిరిజన వర్గాల రక్షణ చట్టం
4) పౌరహక్కుల పరిరక్షణ చట్టం

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 61.1 | 62.3 | 63.1 | 64.3 |
| 65.2 | 66.3 | 67.1 | 68.3 |
| 69.2 | 70.4 | 71.1 | 72.2 |
| 73.2 | 74.4 | 75.1 | 76.1 |
| 77.4 | 78.1 | 79.2 | 80.1 |
| 81.3 | 82.1 | 83.2 | 84.1 |
| 85.2 | 86.2 | 87.4 | 88.3 |
| 89.3 | 90.3 | 91.2 | |

శైలేంద్ర రెడ్డి
ఫ్యాకల్టీ,
ఏకేఆర్ స్టడీ సర్కిల్, వికారాబాద్